ప్రజాశక్తి

శుక్రవారం 16 ఆగస్టు 2024

5

అల్లూరి సీతారామరాజు

మొక్కలతోనే మానవ మనుగడ

ప్రజాశక్తి- అరకులోయ: మొక్కలు నాటడం ద్వారానే మానవాళి మనుగడ ఆధారపడి ఉందని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, పంచాయతీ ఈవో రాజ్ కుమార్ అన్నారు. పర్యాటక కేంద్రమైన అరకులోయ టౌన్షిప్ లోని రహదారిలో గల డివైడర్లలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన్య ప్రాంతంలో అడవులు అంతరించి పోవడంతో వాతావరణంలో పెను మార్పులు సంభవించాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని తెలిపారు. పర్యాటకుల్ని, స్థానికుల్ని పచ్చదనంతో ఆకట్టుకునే పర్యాటక కేంద్రం అరకులోయ పూర్వ వైభవం కోల్పోవడం బాధా కరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వర్తకులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న సర్పంచ్

మన్యం అభ్యున్నతికి నిరంతర కృషి

- కలెక్టర్ దినేష్ కుమార్- పలు చోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాడేరులో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-పాడేరు: అన్ని రంగాలలో అల్లూరి మన్యం మరింత అభ్యున్నతి సాధించేందుకు అంకితభావంతో కృషి చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్యం కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేసి విదేశీ పరిపాలన నుంచి విముక్తి కోసం చేసిన పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎందరో మహనీయులు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయి మనకి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని చెప్పారు.వారందరి పోరాటాల వల్లనే మనం ఈ రోజు స్వేచ్ఛఉన్నామన్నారు. వారి త్యాగాలను వృథా కానివ్వకుండా మన దేశ, రాష్ట్ర, జిల్లా అభ్యున్నతికి మన వంతు కృషి చేయాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో సహాయ సహకారాన్ని అందిస్తున్న గౌరవ పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో రోడ్ కనెక్టివిటీకి కృషి చేస్తున్న వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులకు, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తున్న అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

స్థానిక తలారి సింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగిలం రాఖీ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. పోలీసుల కళ్లకు గంతలు కట్టుకుని చేసిన ఆయుధ ప్రదర్శన అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా 22 పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించారు. పాడేరు కెజిబివి పాఠశాల, ఎపిఆర్ బాలికలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకుట్టకున్నాయి. డోలీ మోతల నివారణ, ఆసుపత్రిలో సుఖ ప్రసవాలపై చేసిన ప్రదర్శనలు అక్టుకున్నాయి. పాడేరు ఇంగ్లీషు ఆశ్రమ పాఠశాల, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వందే మాతరం గీతం, దేశ రక్షణ కోసం ఆర్మీ సైనికుల పోరాటాలపై చేసిన నృత్య ప్రదర్శనలు స్పూర్తిదాయకంగా నిలిచాయి. యోగా గురు శ్రీనివాస్ విద్యార్థుల తో చేసిన యోగాసనాల ప్రదర్శన, గౌతమి స్కూలు, శ్రీకష్ణాపురం ఆశ్రమ పాఠశాల, కందమామిడి ఆశ్రమ, గుత్తులపుట్టు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అద్భుతంగా సాగాయి. ప్రదర్శనలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ, పాడేరు కెజిబివి ద్వితీయ, దిగుమోదాపుట్టు బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతులను సొంతం చేసుకున్నారు. మార్చ్ ఫాస్ట్ కుమ్మరి పుట్టు ఇ ఎం ఆర్ పాఠశాల విద్యార్దులు మొదటి, పాడేరు ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు ద్వితీయ, తలారి సింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం లో నిలిచారు.

డిఆర్‌డిఏ శకటానికి ప్రథమ స్థానం

శకటాల ప్రదర్శనలో డిఆర్ డిఏ ప్రథమ స్థానం, ఐటిడి ఏ కాఫీ శకటం ద్వితీయ, రవాణా శాఖ తృతీయ స్థానాన్ని పొందాయి. వ్యవసాయ శాఖ, డి.ఆర్.డి.ఏ, వైద్య ఆరోగ్య శాఖ, ఐటిడిఏ కాఫీ, అగ్నిమాపక శాఖ, గిరిజన సహకార సంస్థలు ప్రదర్శించాయి. స్టాల్సును జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, ఇఇ డి వి ఆర్ ఎం రాజు, డిఆర్‌డిఏ పిడి మురళి, ఐసిడిఏస్ పిడి పి.సూర్యలక్ష్మి, సిడిపిఓ ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

పాడేరు ఐటిడిఎలో...

పాడేరు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ గురువారం ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా ఐటిడిఏ ప్రాంగణంలో ఉన్న అల్లూరి సీతా రామరాజు, గాం మల్లుదొర, భగవాన్ బిర్సా ముండా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, డి.ఆర్.డి.ఏ పిడి వి.మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ రాజు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, అసిస్టెంట్ అకౌంట్సు అధికారి శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డోలీ ప్రదర్శన చేపడుతున్న విద్యార్థులు

రంపచోడవరం: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రంపచోడవరం ఐటిడిఎలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్‌కుమార్, అడిషనల్ ఎస్పీ ఎ.జగదీష్ ఆవిష్కరించారు. అనంతరం ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల వివరాలను తెలియజేశారు. సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన యువతీ యువకులు బాగా చదువుకొని సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు పొందాలన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడారు. అనంతరం ఏజెన్సీలో వివిధ శాఖల ద్వారా గిరిజనులకు ఉత్తమ సేవలందించిన అధికారులకు సేవా పురస్కారాలు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలికలు మొదటి బహుమతి, బందపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలురు రెండవ బహుమతి, రంపచోడవరం డీఎడ్ కాలేజీ విద్యార్థులు మూడో బహుమతి, రంపచోడవరం ఆశ్రమ పాఠశాల బాలికలు నాలుగో బహుమతి గెలుచుకోగా, వారికి మెమోటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య, వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఉలవల లక్ష్మి, సాయి, ఐటిడిఎ ఏపీవో సిహెచ్.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ఐటీడీఏ పరిపాలన అధికారి డిఎన్వి రమణ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, పిహెచ్ఓ చిట్టిబాబు, ఎపీడీ జి.శ్రీనివాసరావు, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. డేవిడ్ రాజ్, తహశీల్దారు ఎ.కృష్ణ జ్యోతి, ఎంపీడీవో హరికృష్ణ, బిఎస్ కుమార్, సిడిపిఓ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో జెండా ఆవిష్కరణలో పిఒ

చింతూరులో మాట్లాడుతున్న పిఒ

చింతూరు ఐటిడిఎలో...

చింతూరు : స్వాతంత్ర్య దినోత్సవం చింతూరు ఐటీడీఏలో ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య, ఎఎస్‌పి రాహుల్ మీనా జాతీయ జెండాను ఆవిష్కరించారు. తర్వాత విద్యార్థులు, ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన 150 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏపీ ఆర్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీతో కూడిన సంతకాలు కార్యక్రమం నిర్వహించారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు సన్మానం

ప్రజాశక్తి-పాడేరు: 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు బడంగి భీమన్న వారసులు సోమన్నను, పాడేరు మండలం స్వాతంత్ర సమరయోధుడు కిలో గురు (89) వారసుడు కిలో లైకాన్ (82) లను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, డిఆర్ఓ వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

మండలంలోని పలు అభివృద్ధి పనులకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గురువారం శంకుస్థాపన చేశారు. మండలంలోని చిన్నయ్యపాలెం నుండి సింగంపల్లి వరకు బీటీ రోడ్డు, చిన్నయ్యపాలెం నుండి జడ్డంగి పంచాయతీ ఏబి కాలనీ, రాజబాబు టెంపుల్ నుండి వనకరాయి వరకు గ్రావెల్ రోడ్డు, ఏబీ కాలనీ గ్రామం నుండి అమినాబాద్ పంచాయతీ ఆర్ అండ్ బి రోడ్డు నుండి గొట్టాడ వీరబాబు ఇంటి వరకు సీసీ రోడ్డు, రాజవొమ్మంగి గ్రామం చుక్క కన్నబాబు ఇంటి నుండి అర్జి రమణ ఇంటి వరకు సీసీ రోడ్, ఒట్టిగడ్డ గ్రామం తంటికొండ పంచాయతీ ఆర్ అండ్ బి రోడ్ నుండి యర్రంపాడు వరకు సీసీ రోడ్, యర్రంపాడు జంక్షన్ వట్టిగడ్డ గ్రామం తంటికొండ పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు ఎం.విజయభాస్కర్, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు గొల్లపూడి రమణి, ఆగూరు సుబ్బలక్ష్మి, లబ్బర్తి ఎంపిటిసి, టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, స్థానిక సీఐ సన్యాసినాయుడు, మాజీ సొసైటీ అధ్యక్షులు ఘణజాల తాతారావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు డి.శివరామచంద్ర రాజు, ముప్పన డింబకేశ్వరరావు, బి త్రిమూర్తులు, టి సూరిబాబు, పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

వైద్యాధికారి హిమబిందుకు సేవా పురస్కారం

ప్రజాశక్తి-సీలేరు

గూడెం కొత్త వీధి మండలం, దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.హిమబిందు సేవలను అభినందిస్తూ భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేసింది. శ్రీకాకుళానికి చెందిన భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలందిస్తున్న వైద్యులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రశంసా పత్రాలను అందజేసింది. ఇందులో భాగంగా దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి హిమబిందుకు ఈ అరుదైన పురస్కారం లభించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్థానికంగా నివాసముంటూ, అన్నివేళలా ఆదివాసీ రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలందిస్తున్న అత్యుత్తమ వైద్యాధికారిగా భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గుర్తించింది. ఈ మేరకు భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్‌పర్సన్ పూర్ణ చందర్ సాహూ వైద్యాధికారి హిమబిందుకి ఉత్తమ సేవా పురస్కార ప్రశంసా పత్రాన్ని పోస్టల్ ద్వారా పంపించారు. ఈ ప్రశంసా పత్రాన్ని గురువారం వైద్యాధికారి అందుకున్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్న వైద్యాధికారిని వైద్య సిబ్బంది, స్థానిక గిరిజనులు అభినందించారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పంపించిన ప్రశంసా పత్రం, ఇన్‌సెట్‌లో డాక్టర్ కె.హిమబిందు

శ్మశానాన్ని పరిశీలిస్తున్న నాయకులు

శ్మశానవాటికకు రక్షణ గోడ నిర్మించాలి

-ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్

ప్రజాశక్తి-అరకులోయరూరల్: మండల కేంద్రంలోని శరభగూడ శ్మశానవాటికకు రక్షణ గోడను వెంటనే నిర్మించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ కోరారు. గురువారం ఆదివాసి గిరిజన సంఘం, సరభగుడ యూత్ బృందం శ్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. అనంతరం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, మండల నాయకులు కె జగన్నాథం, కొర్ర మగ్గన్న మాట్లాడుతూ, ఏరియా ఏరియా ఆసుపత్రికి ఆనుకొని ఉన్న శరభగుడ, తాంగులగుడ, కంతబంసుగుడ, నిశానిగుడ, శరభగుడ హౌసింగ్ కోలనీ గ్రామాల శ్మశానవాటికలో రక్షణ ప్రహరీ గోడ నిర్మాణానికి జతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని వాటిని ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు శరభగుడ గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కనీసం పనులు ప్రారంబించలేదని మండి పడ్డారు. ఈ శ్మశానవాటికకు రక్షణ ప్రహరీ గోడ లేనందున భూమి కబ్జాకు గురవుతుందని అన్నారు. ప్రహరీ గోడ లేక చుట్టు ప్రక్కల ఉన్న శరభగుడ, జడ్పీ కాలనీ, సరభగుడ హౌసింగ్ కాలనీ,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యం కోసం వస్తున్న రోగులు రాత్రి పూట భయాందోళనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏరియా ఆసుపత్రికి ఆనుకుని ఉండటం అనంతగిరి, అరకువేలి డుంబ్రిగూడ, మండలాలకు చెందిన పోస్టుమార్టం మృతం దేహాలను ఈ శ్మశాన వాటికలోనే అంతక్రియలు నిర్వహిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని రక్షణ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం పంచాయితీ నాయకులు కె.సహదేవ్, కె.ఆనంద్, బురిడీ అర్జున్, శరభగూడ యూత్ బురిడీ రాజు, పాంగి చంద్రశేఖర్, బోయి ధర్మ,రాంబాబు, పాడి సుందర్, బురిడీ లక్ష్మన్, జన్ని కార్తీక్, దొంబు , తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన స్పీడ్ బ్రేకర్లు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల కారణంగా బుధవారం జరిగిన రెవెన్యూ ఉద్యోగి ద్విచక్ర వాహనం ప్రమాదంపై ప్రజాశక్తిలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. స్పీడ్ బ్రేకర్లను గురువారం తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉండటంతో జిల్లా స్థాయి అధికారులు స్పందించి వాటిని తొలగించాలని ఆదేశాల మేరకు తొలగిస్తున్నట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. దీంతో వాహన చోదకులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు

కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న ఐటిడిఏ అడ్మినిస్ట్రేటివ్ అధికారి హేమలత, జిల్లా వ్యవసాయాధికారి నంద్, డిఎల్‌పిఒ పిఎస్ కుమార్, డిజిపిఒ కొండలరావు , డిఎం అండ్ హెచ్ఓ సలీం బాషా

డిపిఆర్‌ఒ రాములు, ఐసిడిఎస్ పీడీ సూర్యలక్ష్మి, పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఎస్‌డిసివిఎస్ శర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ హిమగిరి, రంపచోడవరం గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ రాజ్, ఎస్‌పి నుండి అవార్డు తీసుకుంటున్న దుర్గారావు

ప్రజాశక్తి-పాడేరు

అల్లూరి జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులకు 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక సిఏహెచ్ స్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకలలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రశంసా పత్రాలను అందజేశారు. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి 380 మంది ఉత్తమ అధికారులు ఉద్యోగులతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బందికి ఈ అవార్డులను అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సలీం భాష, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, పాడేరు డివిజన్ డిఎల్‌పీవో పీఎస్ కుమార్, చింతూరు డివిజన్ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి నంద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ హిమగిరి, ఐటిడిఏ అడ్మినిస్ట్రేటివ్ అధికారి హేమలత, డిపిఆర్ఓ రాములు, గిరిజన సంక్షేమ శాఖ ఎస్‌డిసివిఎస్ శర్మ, చింతూరు ఎస్టిసి అంబేద్కర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ కుమార్, ప్రభుత్వ జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ విశ్వామిత్ర పలు శాఖల అధికారులు ఉద్యోగులు పోలీస్ అధికారులతో పాటు ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పి అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, పిఓ అభిషేక్‌లు ఆయా శాఖల ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

విఆర్.పురం : మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.ఫణీంద్ర రెడ్డి వరదల సమయంలో ఎంతో కృషి చేసినందుకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం పొందారు. అవార్డు పొందిన ఎంపిడిఓకు మండలం ప్రజలు అభినందనలు తెలిపారు.

చింతూరు : ఇటీవల సంభవించిన వరదల అనంతరం చింతూరు మండల కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు దగ్గరుండి సిబ్బందితో చేయించినందుకుగాను ఎంపిడిఒ రవికుమార్‌కు జిలా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. సిబ్బంది, మండల ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

రాజవొమ్మంగి : స్థానిక ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, ఎస్సై హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా ఉత్తమ సేవా పురస్కారాలను కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమీత్ బర్దార్ చేతుల మీదుగా అందుకున్నారు. వారిని సహ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

రంపచోడవరం : రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న జి.డేవిడ్ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

మారేడుమిల్లి : జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాన్ని రెండవసారి ఎంపీడీవో ఎ.వీర కిషోర్, సున్నంపాదు పంచాయితీ కార్యదర్శి ఎ.దేవిశ్రీ శబరి, సున్నంపాడు సచివాలయ కరెంట్ లైన్‌మెన్ కె.రామయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను తీసుకున్నారు. డివిజనల్ స్థాయిలో డివి.కోట పంచాయితీ కార్యదర్శి ఎ.సురేఖ, చవిడికోట డిజిటల్ అసిస్టెంట్ సార్ల శివరామ ప్రసాద్ రెడ్డి, మారేడుమిల్లి కాంట్రాక్ట్ లైన్‌మేన్ మొట్టం నీలన్న దొర అవార్డులు అందుకున్నారు.

అవార్డులు అందుకుంటున్న ఎంపిడిఒలు రవికుమార్, వీరకిశోర్, యాదగిరీశ్వరరావు, ఫణీంద్రరెడ్డి, ఎటపాక వ్యవసాయాధికారి రాబిన్ సుదర్శన, ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్

చింతూరు ఐటిడిఎలో...

ఎటపాక : ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎటపాక మండల వ్యవసాయ అధికారి వై రాబిన్ సుదర్శన్ గురువారం చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నారు.

జమాల్ ఖాన్‌కు సేవా అవార్డు

చింతూరు : ఉత్తమ సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థల జాబితాలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్‌కు స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో గురువారం పీవో కావూరి చైతన్య, అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా ఉత్తమ సేవ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్‌వో బబిత, ఎంపీపీ అమల, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముంచింగి పుట్టు : మండల అభివృద్ధి అధికారిగా కె కిరణ్ కుమార్, పశు వైద్య అధికారిని సౌజన్య దేవి, డిప్యూటీ తహసిల్దార్ అప్పలస్వామి ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పలు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మిఠాయిలు, చాక్లెట్లు పంచిపెట్టారు.

(ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం)

అరకులోయ/ అరకు రూరల్ :మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అరకులోయ టౌన్‌షిప్‌లోని వివిధ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, గిరిజన గ్రామాల్లో కూడా జాతీయ జెండాలు రెపరెపలాడాయి.
స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రభుత్వ అధికారులే జాతీయ జెండాను ఆవిష్కరించారు.
మండల కేంద్రంలోని శారదా నికేతన్ పాఠశాలలో ప్రిన్సిపల్ చిరంజీవి ఆధ్వర్యంలో ఎంఇఒ వంతల త్రినాధరావు జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం, పెదలబుడు పంచాయతీ, రవ్వలగూడ బాలుర హాస్టల్, వివిధ పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కిల్లో సురేంద్ర, పి బాలదేవ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. సిఎహెచ్ స్కూల్, రవ్వలగూడ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఎంఇఒ వి.త్రినాథరావు, పెదలబుడు మేజర్ పంచాయతీ కేంద్రంలో ఇఒ రాజ్‌కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు.

అరకువేలీ శారదా నికేతన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

రవ్వలగూడలో విద్యార్థులకు బహుమతులు అందజేత

అనంతగిరిలో స్వాతంత్ర్య వేడుకల్లో జెడ్‌పిటిసి గంగరాజు

గసభలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం సర్పంచ్ సునీత

హుకుంపేటలో జాతీయ జెండాలతో అధికారుల ప్రదర్శన

రవ్వలగూడలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మండలంలోని రవ్వలగూడ గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలో హెచ్ఎం హెచ్‌పి. కెందు, పిఇటి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ సాహస కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని ఎంఇఒ త్రినాథరావు, హెచ్ఎం కెందు స్వీకరించారు.విద్యార్థుల ప్రతిభను మెచ్చి హెచ్‌డబ్ల్యుఒ రామ్మూర్తి నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపిపి ఉషారాణి, పెదలబడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పెదబయలు : మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విఘ్నేష్, జిసిసి వద్ద బ్రాంచి మేనజర్ గాసి, పంచాయతీ కార్యాలయం సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపిడిఒ విఘ్నేష్, రెసిడెన్సియల్ కళాశాలలో ప్రిన్సిపాల్ విఠల్, పాఠశాలలో డిఎస్ శంకర్‌రావు, ఏకలవ్య పాఠశాలలో ప్రిన్సిపాల్ కేశవరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పురవీధుల్లో విద్యార్థులు జాతీయజెండాలతో ర్యాలీ చేశారు. విద్యాలయాల్లో ఐదురోజులుగా నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. బాలుర గురుకులంలో విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది.

హుకుంపేట: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఆర్.వెంకటరావు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ సిహెచ్ బాలమణిదేవి, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సంబంధిత అధికారులు జాతీయజెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాలో డిటి కృష్ణారావు, ఎంఇఒ సోమేలి చెల్లయ్య, వెటర్నరీ వైద్యులు ఠాగూర్, వెంకట వరప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల థింసా నృత్యాలు అలరించాయి.

ముంచింగిపుట్టు: మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి అరిసెల సీతమ్మ, మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిసిసి, వెలుగు , పశు వైద్యశాల, పోలీస్ స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరేశారు. శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వివిధ వేషధారణలో చిన్నారులు అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, లబ్బూరు, పనసపుట్టు, జోలాపుట్టు పాఠశాలల్లో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు.

డుంబ్రిగుడ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఛాయాసుధ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ త్రినాధరావు నాయుడు, గసభ పంచాయతీ కార్యాలయంలో సిపిఎం సర్పంచ్ సునీత జెండాలను ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన ఆశ్రమ బాలుర, బాలికల పాఠశాలలో, అడపవలస జిపిఎస్ పాఠశాల, ఉయ్యాలగూడ ఎంపీపీ పాఠశాలలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పోతంగి, ఖంద్రుం, కొర్రాయి పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా సర్పంచ్‌లు కె.హరి, పి కొమ్ములు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ, వైఎస్‌ఆర్‌టియు జిల్లా కార్యదర్శి కె.సుబ్బారావు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ వి వీర సాయిబాబు, స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ టి రామకృష్ణ, అటవీ శాఖ కార్యాలయం వద్ద డీఎఫ్ఒ సూర్యనారాయణ పడాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికల బాలుర పాఠశాలల్లో హెచ్ఎంలు వి అప్పారావు, జె కొండలరావు, ఎస్ రామరాజు పడాల్, పి పండన్న, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల వద్ద ప్రిన్సిపల్స్ విజయభారతి, గోవిందరావు, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ వెంకట రమణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ జి ప్రభావతి జాతీయ పతాకావిష్కరణ చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, వెలుగు శాఖలతోపాటు సెయింట్ ఆన్స్, బివికె పాఠశాల, పంచాయతీ కార్యాలయాల వద్ద లలో ఆయా పంచాయతీల కార్యదర్శులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శులు కొరుప్రోలు శ్రీనివాస్, కోరాబు శివకుమార్, లోచలి చిన్నం నాయుడు, సర్పంచ్ దురియా పుష్పలత, ఉపసర్పంచ్ నూరు సాహెబ్, టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, అరకు పార్లమెంటరీ కార్యవర్గ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, అరకు పార్లమెంటు బిసి సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి (పండు), బిజెపి నాయకులు జై ప్రభాకర్, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి పాల్గొన్నారు.

అనంతగిరి: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి శెట్టి నీలవేణి, మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్.మాణిక్యం, పోలీస్ స్టేషన్ వద్ద కె. రాము, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జ్ఞానేశ్వరి, పాఠశాలలో హెచ్ఎం, యూనియన్ బ్యాంక్ ఉపాధి, వెలుగు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయజెండాలను ఆవిష్కరించారు. సిపిఎం జెడ్‌పిటిసి దీసరి గంగరాజు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎంపిడిఒ నగేష్, ఎఒ లక్ష్మీనారాయణ, ఆర్‌ఐ శంకరరావు పాల్గొన్నారు.

నేటి బాలలే దేశ ప్రగతికి దిక్సూచి.
ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి.

రాజవొమ్మంగి : నేటి బాలలే భావి భారత పౌరులుగా ఎదిగి, దేశ ప్రగతికి దిక్సూచిగా నిలవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పిలుపునిచ్చారు. స్థానిక గురుకుల పాఠశాల, కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాలను ఆవిష్కరించి, గౌరవవందనం స్వీకరించారు.ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల వేషధారణలు, మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మరం విజయభాస్కర్, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వణుగు బసవన్న దొర, సర్పంచ్ జి.రమణి, స్థానిక సీఐ సన్యాసినాయుడు, తహశీల్దార్ డివి.సత్యనారాయణ, ఎస్ఐ ఎస్ వెంకయ్య పాల్గొన్నారు.

విఆర్ పురం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కారం లక్ష్మి, రేఖపల్లి సచివాలయంలో సర్పంచ్ పూనం సరోజిని, శ్రీరామగిరి పంచాయతీలో సర్పంచ్ పులి సంతోష్‌కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. దేశనేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల రెవెన్యూ, విద్యాశాఖ, అటవీశాఖ, ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జెడ్‌పిటిసి వాళ్ల. రంగారెడ్డి, ఎంపిటిసిలు ప్రదీప్‌కుమార్, బంధం విజయలక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనం. సత్యనారాయణ, మండల నాయకులు పంకు. సత్తిబాబు, తోడం రాజు, గొంది దారయ్య, వార్డు సభ్యులు రవివర్మ, తాత బాబురెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధులకు ఘననివాళులర్పింఆచరు. జాతీయ పతాకాన్నిన కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, జి.వెంకటరావు, ఆర్‌సిహెచ్.నాగేశ్వర రావు, డాక్టర్ వై.పద్మ, కె. శైలజ, కె.శకుంతల ,జి. హారతి కె. శ్రీలక్ష్మి, కె. శ్రీదేవి, సిహెచ్. రాజబాబు, ఎన్‌వివి ఎస్‌ఎన్. మూర్తి, ఆర్.మౌనిక, జి. సాయికుమార్, పి. అలివేలు, బి. సంగంనాయుడు, వి.సుబ్బారావు, కన్నయ్య, చంద్రయ్య, రంగమ్మ పాల్గొన్నారు.

దేవీపట్నం : ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యా కమిటీ చైర్మన్ గొర్రెల శ్రీను జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్‌పిటిసి, సర్పంచ్, ఎంపిపి, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతు లను అందజేశారు. మండల పరిషత్, రెవెన్యూ, సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఎటపాక : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కాకా కామేశ్వరి, నెల్లిపాక విద్యుత్ కార్యాలయంలో ఎఇఇ రాజ్‌కపూర్, ఇంకా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. పాఠశాలల విద్యార్థుల దేశభక్తి గీతాలాపనలు అలరించాయి.ఉత్తమమైన వాటికి బహమతులను అందజేశారు. విద్యార్థులకు మిఠాయిలు, చాక్లెట్లు పంచారు. కార్యక్రమంలో ఎల్ ఐ వెంకటరావు, లైన్‌మెన్‌లు శంకరరావు, నాగేశ్వరావు, ఎఎల్ఎం దేవేంద్రనాయక్, కంప్యూటర్ ఆపరేటర్ దుర్గారావు, జెఎల్‌ఎంలు పాల్గొన్నారు

రాజవొమ్మంగిలో జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

సీలేరులో మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ

మారేడుమిల్లిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపిపి లలితకుమారి

చింతూరు డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు బహుమతులు అందజేత

అడ్డతీగల : అడ్డతీగల మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పప్పులు చిట్టమ్మ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రాఘవ, ఎంపిడిఒ విజయ రంగారావు, జిసిసి వద్ద సొసైటీ మేనేజర్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఇఒ శ్రీనివాస్, జెడ్‌పి ఉన్నతపాఠశాల వద్ద హెచ్ఎం రామకృష్ణ జాతీయ జెండాలను ఆవిష్కరిచారు. గతేడాది టెన్త్ ఫలితాలోల 500పైబడి మార్కులు సాధించి, ప్రతిభ చూపిన పదిమంది విద్యార్థులను దుశ్శాలువాతో సత్కరించి, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం మంగరాజు, విద్యా కమిటీ మాజీ చైర్మన్ చొడిశెట్టి సుబ్బారావు, కాసులు, పాల్గొన్నారు.

సీలేరు: సీలేరు పోలీస్ స్టేషన్‌లో సిఆర్‌పిఎఫ్ 42వ బెటాలియన్ సిఐ సుభాష్ కేడీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఎస్ఐ రామకృష్ణ, సిఆర్‌పిఎఫ్, లోకల్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.శంకరరావు, అటవీ శాఖ రేంజ్ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి శ్రీనివాస్, పిహెచ్‌సి వద్ద డాక్టర్ సౌమ్య, గాంధీ విగ్రహం వద్ద ఎస్ఐ రామకృష్ణ జాతీయజెండాలను ఎగరేశారు. స్థానిక. గురుకుల పాఠశాల, బాలికల ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతపల్లి క్యాంప్ యుపి స్కూల్ ,కాన్వెంట్, డిఎవి పాఠశాలల్లో పాఠశాలల వద్ద హెచ్ఎంలు జాతీయ పతాకావిష్కరణ చేశారు. చిన్నారులను స్థానిక పంచాయతీ గుమస్తా ప్రకాశ్ విభిన్న వేషధారణలతో తీర్చిదిద్దారు.

మారేడుమిల్లి: మండల పరిషత్ వద్ద ఎంపిపి సార్ల లలితకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మారేడుమిల్లి సర్పంచ్ కొండ జాకబ్, జెడ్‌పిటిసి గొర్లె బాలాజీ బాబు, పరిపాలానాధికారి పి.జయంతి, ఎబిపి.కుమారి, యం.మనస్విని, పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ బాలాజీ ,పోలీస్‌స్టేషన్‌లో సీఐ రుద్రరాజు భీమరాజు, గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ప్రిన్సిపాల్ సత్యవేణి, కస్తూర్బా విద్యాలయలో స్పెషల్ ఆఫీసర్ మయూరి లక్ష్మి జాతీయజెండాను ఆవిష్కరించారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ఆదివాసీ పోరాటాలు ఉధృతం

ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్

అరకులోయలో జాతీయజెండా ఆవిష్కరణలో జగన్నాథం, బాలదేవ్

అరకులోయ :స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ఆదివాసీ హక్కులు, చట్టాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆదివాసీ జీవన విధానం పరిరక్షణకు పోరాటాలు ఉధృతం చేద్దామని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ అన్నారు. గురువారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకులోయ మండలం సర్బగూడ గ్రామంలో జాతీయ పతాకాన్ని ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షుడు కె జగన్నాథం ఆవిష్కరించారు. అనంతరం కె.మగ్గన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలదేవ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించి 78వ ఏట అడుగిడుతున్నా నేటికీ మన్యంలో వైద్యానికి డోలిమోతలు తప్పకపోవడం దౌర్భాగ్యమన్నారు. రోడ్లు, వంతెనలు లేక వర్షాలు కురిస్తే మన్యవాసుల కష్టాలు చెప్పనలవికాదన్నారు. జిఒ3 పునరుద్ధరించి గిరిజన ప్రాంతాల్లో శతశాతం ఉద్యోగావకాశాలు స్థానికులకే కల్పించాలని, 1/70 చట్టం, పీసా చట్టం ఉల్లంఘించి గ్రామసభ అనుమతి లేకుండా చింతపల్లి మండలం ఎర్రవరం,అనంతగిరి మండలం టోకూరు కొండలను అదాని హైడ్రో పవర్ ప్రాజెక్టుకు అప్పగిస్తూ ఇచ్చి అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం పంచాయతీ నాయకులు కిల్లో సహదేవ్, బురిడీ అర్జున్, రాజు, చంద్రశేఖర్, ధర్మ పాల్గొన్నారు.

విఆర్ పురం: మండల కేంద్రం రేఖపల్లి సచివాలయంలో సర్పంచ్ పూనం సరోజిని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపిపి కారం లక్ష్మి, జెడ్‌పిటిసి రంగారెడ్డి, ఎంపిటిసి ప్రదీప్ కుమార్, కార్యదర్శి శివ ప్రసాద్‌లతో కలిసి పారిశుధ్య కార్మికులను సర్పంచ్ సరోజిని సత్కరించి, దుస్తులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు పూనం సత్యనారాయణ, పంకు సత్తిబాబు, తాతా బాబురెడ్డి, వివిధ పార్టీల నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విఆర్‌పురంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు ఇస్తున్న సర్పంచ్ సరోజిని

గుండెపోటుతో సర్పంచ్ మృతి

కుంద్రు కాంతం (ఫైల్)

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : మండలంలోని వంచంగి పంచాయతీ సర్పంచ్ కుంద్రు కాంతం (55) గుండెపోటుతో మృతి చెందారు. సర్పంచ్ కాంతంకు గురువారం ఉదయం ఆకస్మికంగా గుండెపోటు వచ్చి ఇంటి వద్ద ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైసిపి మద్దతుతో సర్పంచ్‌గా గెలిచిన కాంతం మంచి సర్పంచ్‌గా గుర్తింపు పొందారు. ఆమె ఆకస్మికంగా మృతి చెందడంతో పంచాయతీలో విషాదఛాయలు అలుముకున్నాయి. సర్పంచ్ కాంతంకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాంతం మృతికి సర్పంచుల సమైక్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంతాపం తెలిపారు.

గర్భిణులు, బాలింతలకు నిత్యావసరాలు

నిత్యావసరాలు అందుకున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని వడ్డిగూడెం పంచాయతీ పరిధి వడ్డిగూడెం, విఆర్.పురం గ్రామాల గర్భిణులు, బాలింతలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ ఉంగుటూరు అలివేలు సహకారంతో బియ్యం, కూరగాయలు, గుడ్లు, నూనె, పండ్లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, నాయకులు బాగుల ప్రమీల రాణి, బాగుల అంజనరావు, ముంజపు సాయిరాం, ముత్యాల దుర్గాప్రసాద్, ముత్యాల నవీన్, కర్నాటి రాంబాబు, పెట్ట శంకర్, శివగిరి అనిల్, ఆశా వర్కర్లు ముత్యాల మౌనిక, బాగుల మంజు భార్గవి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, కంచాల పంపిణీ

ప్రజాశక్తి-మారేడుమిల్లి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో క్రాప్ జోన్ ఆగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు పుస్తకాలు, వివిధ వస్తువులు గురువారం పంపిణీ చేశారు. మండలంలోని పాములేరు పంచాయితీ కుట్రవాడ గ్రామంలోనూ, మారేడుమిల్లి పంచాయితీ కూడూరూ స్కూల్స్‌లోనూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నూ, పెన్సిల్ రబ్బరు, ఒకటి, రెండు తరగతుల పిల్లలకు భోజనం కంచాలు క్రాప్ జోన్ అగ్రో ఫారెస్టు డైరెక్టర్ రమేష్, సూపర్ వైజర్ ధర్మా ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో మారేడుమిల్లి మండల కో-ఆర్డినేటర్ గరిడె బాబూరావు, వైరామవరం, గంగవరం, దేవీపట్నం మండలాల కో-ఆర్డినేటర్లు డి అన్నపూర్ణ, ఎమ్ నవీన్ చంద్ర, సిహెచ్.శంకర్ ప్రసాద్ రెడ్డి, పీల్డ్ అసిస్టెంట్లు కె వీరపురెడ్డి, ఎమ్ అబ్బాయి రెడ్డి పాల్గొన్నారు.

కంచాలు, పుస్తకాలు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

విద్యార్థుల ప్రతిభకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఇంగ్లీష్ మీడియంలో జి.యమున 561, ఎం.గ్రీష్మ 553, జె.రూపాలి 548 మార్కులు సాధించారు. తెలుగు మీడియంలో ఆర్.సంజన, జి.నవ్యనందిని ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.1500, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.1000 నగదు ప్రోత్సాహకాలను ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి అందజేశారు. ఎల్‌వి.పాలెం మాజీ సర్పంచ్ బమ్మిడి సూర్యనారాయణ కూడా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.1000 అందజేశారు.

పాఠశాల లెక్కల మాస్టర్ వెన్ని భాస్కరరావు ఆర్థిక సాయంతో ఇంగ్లీషు, తెలుగు మీడియంలో ఉత్తమ మార్కులు తెచ్చుకున్న ప్రథమ విద్యార్థులకు రూ.1500, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.1000, తృతీయ స్థానం విద్యార్థికి రూ.500 అందజేశారు. లెక్కల్లో నూటికి నూరు మార్కులు సాధించిన చుక్క కళ్యాణికి రూ.1000 అందజేశారు. జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.1000 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో టిడిపి భీమిలి నియోజవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, మాజీ ఎంపిపి సిహెచ్.వరలక్ష్మి, మాజీ వైస్ ఎంపిపి మీసాల సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణపట్నాయక్, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, ఎల్‌వి.పాలెం మాజీ సర్పంచ్ బమ్మిడి సూర్యనారాయణ, జై జవాన్ ఫౌండేషన్ ప్రతినిధులు కుప్ప రాజశేఖర్, రామలక్ష్మి, హైస్కూల్ లెక్కల మాస్టర్ వెన్నీ భాస్కరరావు, ఉపాధ్యాయులు ముత్యాలనాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానం

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండల జనసేన అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, గ్రామాలలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు పారిశుధ్య కార్మికులకు రూ.1000 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగోతు నరసింహులు, పాలవలస అప్పలనారాయణ, పాలవలస పరదేసినాయుడు, పార్థసారథి, బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు

'గీతం'ను సందర్శించిన ఎన్‌యుఎస్ ఈడీ

ప్రజాశక్తి -మధురవాడ : ప్రపంచ ప్రఖ్యాత నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ (ఎన్‌యుఎస్) సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ప్రొఫెసర్ బివిఆర్.చౌదరి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. గీతంతో సంయుక్త అధ్యయనాలకు గల అవకాశాలను చర్చించారు. అనంతరం ఎన్‌యుఎస్ నిర్వహిస్తున్న పరిశోధనలు, వివిధ కోర్సులను గురించి వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్, గీతం రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్‌విఎస్.వేణుగోపాల్, విశిష్ట ప్రొఫెసర్ బివిఆర్.టాటా, డాక్టర్ హరిహరపాడి, డాక్టర్ సమంత బెవరా తదితరులు పాల్గొన్నారు.

బంగారు ఝాన్సీకి ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి -మధురవాడ : రైతునేస్తం పురస్కార గ్రహీత బంగారు ఝాన్సీకి స్వాతంత్ర్య దినోత్సవం రోజున జివిఎంసి కమిషనర్ పి.సంపత్‌కుమార్ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. మధురవాడ ప్రాంతంలో మిద్దె తోటల పెంపకం ప్రయోజనాలు పట్ల ఝాన్సీ శిక్షణ, అవగాహన కల్పిస్తున్నారు. ప్రతిభా పురస్కారం రావడం పట్ల ఝాన్సీని పలువురు అభినందించారు.

జివిఎంసి కమిషనర్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న లక్ష్మి